**సంబంధానుభూతి మాసము** **08.06.2016**

## భగవంతుడు నాప్రియమైన తండ్రి

**1. స్వమానము –** నేను భగవంతుడి ఒడిలో పెరిగే ఈశ్వరీయ సంతానమును.

– (స్వయానికి ఈ విధంగా కామెంట్రీ ఇచ్చుకోండి) ఎవరిని కలుసుకోవడానికి లక్షలాదిమంది ప్రతి చోటకూ వెళ్తున్నారో... ఎవరిని ఒక్క క్షణమైనా చూస్తే చాలు అని వ్రతాలు, పూజలు, పునస్కారాలు చేస్తున్నారో... ఆ పరమాత్మ నా తండ్రి... వారే నన్ను వెతికి తమ దత్త పుత్రుడిగా చేసుకున్నారు... వాహ్ నా శ్రేష్ఠ భాగ్యము వాహ్... స్వయంగా భగవంతుడే నా వ్రేలు పట్టుకుని నడిపిస్తున్నారు... జ్ఞానము, గుణాలు మరియు శక్తులతో నన్ను అలంకరిస్తున్నారు...

**2. యోగాభ్యాసం –**

1. నేను పరంధామంలో నా తండ్రి వద్ద కూర్చుని ఉన్నాను... వారు నన్ను సర్వ గుణాలు మరియు శక్తులతో నింపి ఈశ్వరీయ సందేశాన్ని ఇవ్వడానికి భూమిపైకి పంపిస్తున్నారు...
2. పిల్లలూ! నేనిప్పుడు వృద్ధుడినయ్యాను, ఇప్పుడు మీరు నా సీట్ సంభాళించండి అని బాబా అంటున్నారు... నేను బాబా సమానంగా అయ్యి బాబా సీట్‌లో కూర్చుని పూర్తి ప్రపంచానికి బాబా ఇచ్చిన విధంగానే వైబ్రేషన్లను ఇస్తున్నాను....
3. ప్రతి సంకల్పము, మాట మరియు కర్మ చేసే ముందు, 'ఇది నా తండ్రి సమానంగా ఉన్నదా...?' అని పరిశీలించుకోండి. అది తండ్రి సమానంగా ఉంటేనే చెయ్యండి, లేకపోతే త్యాగం చెయ్యండి...

**3. ధారణ - ఆజ్ఞాకారిగా అయ్యి ఫాలో ఫాదర్ చెయ్యడము**

– బాబా స్మృతియే పిల్లల స్మృతి, బాబా గుణాలే పిల్లల గుణాలు, బాబా కర్తవ్యమే పిల్లల కర్తవ్యము. దీనినే 'ఫాలో ఫాదర్' అని అంటారు.

– తండ్రి యొక్క హృదయ సింహాసనమే సంగమయుగంలో శ్రేష్ఠ స్థానము. ఆజ్ఞాకారీ పిల్లలే ఈ సింహాసనంపై కూర్చుంటారు.

**4. చింతన -**

– ఈశ్వరీయ సంతానము ఎలా ఉండాలి మరియు ఎలా ఉండకూడదు?

– ఈశ్వరీయ సంతానమునకు ఉన్న అధికారము మరియు కర్తవ్యములు ఏమిటి?

– ఈశ్వరీయ సంతానము యొక్క భావనలు, సంకల్పాలు, మాటలు మరియు కర్మలు ఎలా ఉంటాయి?

**5. కర్మయోగుల కొరకు –** ప్రియమైన కర్మయోగుల్లారా! పూర్తి కల్పంలో ఏ జన్మలోనూ భగవంతుడితో తండ్రి రూపంలో డైరెక్టుగా ఎప్పుడూ పాలన పొందలేదు. ప్రతి జన్మలోనూ దేహధారులే తండ్రిగా లభించారు కానీ ఇప్పుడు సంగమయుగంలోని ఈ మరుజీవా జన్మలో మనకు డైరెక్టు భగవంతుడితో తండ్రి రూపంలో ప్రేమ మరియు పాలన ప్రాప్తిస్తున్నాయి. మరి మీరు, మీకు లభించిన ఈ శ్రేష్ఠ స్మృతిలో ఉంటున్నారా?